మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి



# కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్యకా పరమేశ్వర స్వామి టెంపుల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... మక్తల్ లో గెలిచేది గులాబీ జెండానే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అని రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్స్, ఇంటింటికి త్రాగునీరు, సాగునీరు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని మక్తల్ ను రెవెన్యూ డివిజన్ గా చేస్తామని మక్తల్ నుండి నారాయణపేట వరకు ఫోర్ లైన్ రోడ్ చేస్తామని, కాంగ్రెస్ వాళ్లు ఆరు మిగతా 2లో





బిజినేపల్లి మండలంలో కాంగ్రెస్ కార్యకర్త వాల్యానాయక్ గొంతుపై కాలుపెట్టి తొక్కుతున్న బిఆర్ఎస్ నేతలు(ఫైల్)



కేవలం పార్టీ అభిమానం మాత్రమేకాదు ఆత్మాభిమానం దెబ్బతిని సమయంకోసం రగిలిపోతున్న అగ్నికణాలు. దశాబ్దకాలంగా అణచివేతకుగురై అదను కోసం వేచిఉన్నవేటగాళ్లు. భూస్వాముల్లా ,భూర్జువా మనస్థత్వంతో అధికార, అంగ, రాజకీయ బలంతో అణగ దొక్కబడ్డ నిప్పురవ్వలు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో లాఠీల దెబ్బలకు,అక్రమ కేసులకు బెదిరింపులకు గురైన ఆవేదనా భరిత గుండెలు.నయా బూర్జువాల ల్యాండ్, శాండ్, మైనింగ్ మాఫియాచే బాధలకు గురైన వారు. అణచివేతకు గురై ఆవేదనలతో గుండెల్లో రగిలే మంటలతో ఓటు ఆయుధంతో వేటు వేయాలనుకుంటున్న వేటగాల్లు కాంగ్రెస్ కార్యకర్తలు.అలాంటివారిలోని ఆవేదన ఆవేశాన్ని డబ్బు మధ్యంతో చల్ల బరిచేలా మరిపించేలా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తాయా లేక ఆక్రోషానికి ఆజ్యమై మరింత ప్రజ్వరిల్లి ఓట్లతూటాలుగా మారనున్నాయా?

- నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్

- బిఆర్ఎస్ దౌర్జన్యం దోపిడీలపై తుది పోరుకు సిద్దం
- ఓటు తూటా పేల్చేందుకు యువత సన్నద్దం
- కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం
- ఆగ్రహాన్ని చల్లార్చేందుకు విపక్షం డబ్బు మద్యం ఎర?

# రగిలే గుండెలు

● నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎన్నికల పోరు క్రమంగా రసకందాయంలో పడ్తున్నది. పోలింగ్‌కు ఆరు ప్రచారం ముగింపుకు మరోనా లుగురోజుల సమయం మాత్రమే ఉండటంతో ప్రధాన రాజకీయ పక్షాలయిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రచారంముమ్మరం చేయడమే గాక ఎత్తులు జిత్తులు పోల్ మేనేజ్‌మెంటు వేగవంతం చేశారు. రెండు పార్టీల అధ్యక్షుల బహిరంగ సభలు ఒక్క రోజు తేడాతో ముగించారు. ప్రధాన నేతలపర్యటనలుపూర్తి కావడం రెండు బహిరంగ సభలూ విజయ వంతం కావడంతో నేతల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఇదే క్రమంలో సిఎం కెసిఆర్ పిసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డి సభలువిజయ వంతం కావడం పెద్ద విశేషంఏమీకాదని కార్యకర్తలో కూలీ జనమో ఎవరైనా డబ్బులు ఇవ్వనిదే వచ్చేపరిస్థితి లేదననదినికార్సయిన నిజం ఐనందున సక్సెస్‌లకన్నా వచ్చిన వారి మనోభావాలు ఏంటన్న విషయంపై ఆసక్తి కర చర్చ కొనసాగుతుంది. ఒకపార్టీ బహిరంగ సభలో ఆపార్టీకండువా వేసుకుని మరోపార్టీకి ఓటు వేస్తామంటూ తాము కూలీ ఇస్తే వచ్చామంటూ మిగతా 2లో



మంగనూరు గ్రామంలో టిఆర్ఎస్ దాడిలో గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు పరామర్శిస్తున్న మాజీ కాంగ్రెస్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి(ఫైల్)

# వెనుకబడిన జాతులు ఏకమై..

# బిసి నాయకత్వం సాధించాలి

- కర్ణాటక ఉపముఖ్యమంత్రి శ్రీ రాములు
- ఎస్టీ జాబితాలో చేర్చే బాధ్యత నాది
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ





**గద్వాల మేజర్ న్యూస్:** వెనుకబడిన జాతులు ఏకమై బిసి నాయకత్వాన్ని సాధించాలని కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి, వాల్మీకి సంఘం ప్రముఖ నేత బళ్లారి శ్రీరాములు అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెరు మైదానంలో వాల్మీకుల మహా గర్జన కు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శ్రీరాములు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక మాజీ మంత్రి శ్రీరాములు మాట్లాడుతూ.. గద్వాలలో వాల్మీకులకు అవకాశం వచ్చిందని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాల్మీకి బిడ్డను గెలిపించుకొని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మీతో పాటు నేను కూడా ఉంటానని అన్నారు. కర్ణాటకలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నందుకు 15 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఉన్నారని వివరించారు. నేను ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఒక్కసారి ఎంపీగా గెలిచారని అన్నారు. అడవులలో ఉండి సంచారం చేసే వాల్మీకులను డీకే అరుణ పెద్ద మనసుతో తన స్థానం త్యాగం చేసి అవకాశం కల్పించాలని దానిని సద్వినియోగం చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో ఏ పార్టీ వాల్మీకులకు అవకాశం ఇవ్వలేదని ఒక బీజేపీ పార్టీయే గద్వాలలో వాల్మీకులకు అవకాశం ఇచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. 70 వేల ఓటు బ్యాంకు ఉన్న వాల్మీకీలు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బోయ శివ రెడ్డిని గెలిపించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రతిపాదన పెడదామని డీకే అరుణతో పాటు నేను ఇందుకోసం పోరాడుతారని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీని వేల కోట్లు సంపాదించుకొని అభివృద్ధి మర్చిపోయారని అన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. రెడ్డిని కాదు బీసీని గెలిపించండి.. డికె.అరుణమ్మ మిగతా 2లో



# కబ్జాలబారి నుంచి వనపర్తిని కాపాడుకుందాం



## - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను, ప్రభుత్వ ఆస్తులను కబ్జాలకు గురికాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి జానంపేట వెంకటాపురం నాగరాల 1.2.3 పునరావాస కేంద్రాలతో పాటు కంబల్లాపూర్ కంబాలపురం తండ తాటిపాముల గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చి మహిళలు యువకులు నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో గత 60 ఏళ్ల చరిత్రలో లేని విధంగా అవినీతి అక్రమ పాలన కొనసాగుతుందని ఈ అవినీతి అక్రమ పాలన కొనసాగించే నాయకులను ఈసారి ఇంటికి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. కబ్జాలకు పాల్పడుతూ అవినీతి సొమ్ము కూడ కట్టుకునే ఇలాంటి నాయకులు సమ ఉజ్జిల గురించి మాట్లాడడం ఆశాస్పదంగా ఉందన్నారు.బీఆర్ఎస్ వనపర్తి ఎమ్మెల్యే ఎందులోనూ తనకు సమవుజ్జి కాలేదని తాను సర్పంచ్ గా ఎంపీపీగా 30 ఏళ్లుగా రాజకీయంగా ఉన్నానని మేఘారెడ్డి అన్నారు. వార్డు మెంబర్ కూడా గెలవలేని వ్యక్తులు ఉద్యమం ముసుగులో ఎమ్మెల్యే పదవిని చేపట్టి అందిన కాడికి నియోజకవర్గాన్ని దోచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మిగతా 2లో



## కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

(మొదటి పేజీ తరువాయి)

గ్యారెంటీలతో వచ్చి ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని కొడంగల్ లో, కామారెడ్డిలో, రేవంత్ రెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తున్నారు. ఓటు వేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో మహబూబ్ నగర్ బిఆర్ఎస్ యం.పీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, చిట్టెం సుచరిత, మక్తల్ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ ఆంజనేయులు గౌడ్, శ్రీధర్ గౌడ్, ముదిరాజ్ లలితమ్మ, నరసింహ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకత్వం సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికి వెళ్లినా గద్వాల అభివృద్ధి గురించి ఆలోచిస్తుందన్నారు. అల్లుడిని గెలిపించడానికి శివ రెడ్డి ని పెట్టిందని చెప్పిన సన్యాసులను మూతి మీద తన్నండి.. దమ్ముంటే బోయ వాల్మీకి బీసీ బిడ్డ శివారెడ్డిని గెలిపించండి అన్నారు. డబ్బులకు అమ్ముడుపోయి, వెన్నుపోటు పొడిచి చేతకాని సన్నాసులు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందన్నారు. గతంలో అధికార పార్టీలో జడ్పీ చైర్మన్ గా ఉన్న నాయకురాలు పేద ప్రజల పట్టాలు గుంజుకున్నప్పుడు రోడ్డుమీద ధర్నాలు చేసినప్పుడు ఒక్కసారి అన్న పలకరించిన పాపాన పోలేదని అన్నారు. 2014లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని గట్టు భీముడును ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ మోసం చేశాడన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ ఉచిత విద్య ఉచిత వైద్యం అర్హులు ఉన్న ఇద్దరికీ పింఛన్ ఇస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు 10 పైసలు వడ్డీ రుణాలు ఇస్తుందని ఉజ్వల పథకం కింద సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని అన్నారు. పేద ప్రజల కలలు సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని బీసీ ముఖ్యమంత్రి, ఇక్కడ బీసీ వాల్మీకి బోయ శివారెడ్డి ని గెలిపించుకొని గద్వాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం తాలూకా అధ్యక్షులు వైన్డింగ్ రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ టపాలా రామాంజనేయులు, సంఘం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల రాములు, గద్వాల అభ్యర్థి శివారెడ్డి, అలంపూర్ అభ్యర్థి రాజగోపాల్, వీరబాబు, వరంగల్ కృష్ణమూర్తి, హైదరాబాద్ వెంకటరమణ, వరంగల్ ప్రసాద్ పాల్గొన్నారు.

## కబ్జాలబారి నుంచి వనపర్తిని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 3న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని. పాత కొత్త తేడా లేకుండా అందర్నీ గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నాగసానిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భీరం రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన సమక్షంలో 45 మంది యువకులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ నుంచి 200 మంది పెద్ద ఎత్తున యువకులు మహిళలు పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ నిరుపేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించిందని మహిళలకు రూ: 4వేలు పింఛన్‌తో పాటు నెలకు 2500 ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా ద్వారా ఎకరాకు 15 వేల రూపాయలు కౌలు రైతులకు 12 వేల రూపాయలు గృహ ఉపకరణానికి ఉపయోగించే విద్యుత్ 200 యూనిట్లు ఫ్రీ, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు రాముల యాదవ్ మైనార్టీ సెల్ ఎంపీటీసీ ఎల్ల స్వామి సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి శ్రీహరి రాజు శంకర్ నాయుడు మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య మాజీ ఎంపిటిసి కురుమన్న తో పాటు పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా సౌత్ జోన్ పోటీలకు పియు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూని వర్సిటీలో స్త్రీలు , పురుషులు యోగా విభాగంలో, టేబుల్ టెన్నిస్ పురుషుల జట్ల క్రీడాకారుల ఎంపికలను గురువారం నిర్వహించినట్లు పి యు పి డి డాక్టర్ వై శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. యోగా కు ఎంపికైన క్రీడాకారులు అమ్మ యూనివర్సిటీ మరియు టేబుల్ టెన్నిస్ కు ఎంపికైన క్రీడాకారులు టి ఎన్ డా :అంబేద్కర్ లా యూనివర్సిటి, చెన్నై లో నిర్వహించే సౌత్ జోన్ పోటిలలో పాల్గొంటారని తెలిపారు. యోగా కోచ్ బాలరాజ్ ,టేబుల్ టెన్నిస్ కోచ్ డాక్టర్ కె సత్యభాస్కర్ రెడ్డి, మరియు కవిత, శ్వేత, మణికంట పిడి కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈనెల 24న ఫుట్బాల్ సెలక్షన్స్ స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తామని తెలిపారు.

# రగిలే గుండెలు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్న రికార్డింగ్‌లు షరామామూలుగా మారా యి. డబ్బులు ఇస్తే వచ్చారా అభిమానంతో వచ్చారా అన్న విషయాలకన్నా సభలో పాల్గొన్న జనంలో కనిపించిన ఉత్సాహం గ్రామాలనుండి తరలింపు సందర్భంగా కనిపిస్తున్న దృశ్యాలతో ఓటర్ నాడి పట్టుకునేందుకు అన్నిపార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

***కాంగ్రెస్ సభలో కనిపించిన నూతనోత్సాహం..***

ప్రభుత్వ పథకాల వల్ల లబ్దిపొందిన వారు,అధికార బలం ముందు పెదవి విప్పలేని వారు, గ్రామస్థాయినుండి పటిష్టమైన ప్రజా ప్రతినిధి ప్రాతినిధ్యం ఉన్న అధికారపార్టీకి జనం తరలింపు పెద్ద సమస్య కాదు. కానీ దశాబ్దాల కాలంగా రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రాతినిధ్యం లేనప్పటికి రేవంత్‌రెడ్డి బహిరంగ సభవిజయవంతం కావడమేగాక కెసిఆర్ సభను తలదన్నేలా జరిగిందన్న టాక్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల్లో టానిక్‌లా పనిచేసి నూతనోత్సాహాన్ని కల్గిస్తుందన్న వాదనకూడా వినిపిస్తున్నది.

***కార్యకర్తల్లో కసి..*** నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల్లో ఓ కసి కనిసిస్తున్న విషయం స్పష్టమవు తున్నదంటున్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ నేతల అణచివేత, తప్పుడుకేసులతో వేదింపులు, ఎమ్మెల్యే కనుసన్నల్లో పోలీస్ అధికారులు కాంగ్రెస్‌పార్టీతోపాటు ఇతర పార్టీల యువకులను పెట్టిన చిత్రహింసతో కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ఇతర సామాన్యుల్లో గూడుకట్టుకున్న ఆవేదన ఆవేశం పెల్లుబికి కసిగా మారిందంటున్నారు. భూ ఆక్రమణలు ప్రైవేటుపంచాయతీలతో చాలా గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలు చేసినఅరాచకాలకు మూల్యం చెల్లించాల్సిన సమయం వచ్చిందంటున్నారు. తిమ్మాజిపేట పోలీస్ స్టేషన్‌లో ఓ వివాదంలో రాజీకుదేర్చేందుకు పోలీసుల సూచనలతో వచ్చిన యువకుడిని అదికార పార్టీ నేత ఫోన్‌కాల్‌రావడంతో అంతవరకూ సౌమ్యంగా వ్యవహరించిన పోలీసు అధికారి వెంటనే ఉగ్రరూపందాల్చి పేరు అడిగిమరి తీవ్రంగా కొట్టడంతో పోలీస్ ఉన్నతాదికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడంతో చివరికి కోర్టులో కేసు వేయడం పోలీసులకు చివాట్లు రావడం జరిగింది.ఇదే క్రమంలో కాంగ్రెస్‌లో నాగం జనార్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉన్న ఓ నాయకుడి ఇంటిపై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసి ఇంట్లో టివిని ధ్వంసం చేసి అతని భార్యను కత్తితో గాయ పర్చినప్పటికి అతని మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లిన విషయంలోనూ అతని డ్రైవర్‌ను బిఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా కొట్టిన విషయంలోనూ పోలీసులు కనీసం ఫిర్యాదు తీసుకోకపోవడం న్యాయం చేయకపోవడం లాంటి ఉదాహరణలు ఎన్నొ . ఇక నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓ సామాజిక కార్యకర్త పోస్టింగ్‌లు పెట్టాడంటూ స్టేషన్‌కు పిలిపించి పోలీస్ అదికారిముందే అతన్ని దూషించడం దాడికి యత్నించిన సంఘటనకూడా బిఆర్ఎస్ దౌర్జన్యాలకు నిదర్శనం. బిజెపికి చెందిన ఓ యువనాయకుడు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పోస్టింగ్ పెట్టాడంటూ అతని ఇంటిపై దాడి చేయడమేగాక తిరిగి అతనిపైనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడం అధికార పార్టీ దౌర్జన్యాలకు పోలీస్ సహకారం చెప్పకనే చెప్పినట్లు అయింది. బిఎస్‌పి, బిజెపి కార్యకర్తలెందరి పైనో ఎన్నో కేసులు పెట్టడం జరిగింది. నక్సల్స్ హయాంలో ఏ ఉద్యమకారుడుని ఎందుకు అడవి బాట పట్టావంటే తమ గ్రామంలో దొరలు, రెడ్లు భూస్వాముల అరాచకాలవల్ల అధికారులవల్ల న్యాయం జరగకపోవడం తో జీవన్మరణ సమస్యగా మారి వ్యక్తి గత కారణంతోనే తుపాకీ పట్టినట్లు చెప్పే వారు. ప్రస్తుతం గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలు సైతం అర్బన్ దొరల్లా భూస్వాముల వారసులుగా మారడంతో వారి బాధలను తట్టుకోలేక ప్రజల్లో కసి పెరిగిందని ఈ తరుణంలో గన్‌తోగాక ప్రజాస్వామ్య బద్దంగా ఓటు తూటాపేల్చేందుకు సన్నద్ధమయినట్లు ఏ కాంగ్రెస్ కార్యకర్తను కదిలించినా చెబుతుండటం విశేషం.

## ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

### - ఎన్నికల నిర్వహణను పక్కాగా నిర్వహించాలి - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమీషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. గురువారం అచ్చంపేట పట్టణంలో జేయంజే పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించిన 274 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్లో నిర్వహిస్తున్న ఈవీఎం ల కమీషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్ పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నంబర్లు, అభ్యర్థుల పేర్లు మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరుపై పరిశీలించి, వారికి పూర్తిస్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత రాండ్మైజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్ల్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాలని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆర్వో గోపిరామ్ ను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెంచుపెంటలో ఏర్పాటు చేసిన అవసరమైన వసతులు కల్పించాలని, ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపి రామ్ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## కుటుంబ పాలనకు అంతం పలకాలి

### - చంద్రయాన్‌తో ప్రపంచ దేశాలకు అగ్రగామి

### - మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల





**కోస్గిటౌన్ మేజర్ న్యూస్ :** ఓటు హక్కు అనే వజ్రాయుధంతో కెసిఆర్ కుటుంబ పాలనకు అంతం పలకాలని, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగంలో భారత్ చంద్రయాన్ తో ప్రపంచ దేశాలకు అగ్రగామిగా నిలిపిన ఘనత నరేంద్ర మోడీ దేనని మత్స్యశాఖ పశుసంవర్ధక శాఖ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాయల అన్నారు. గురువారం కోస్గి మున్సిపాలిటీలోని శివాజీ చౌరస్తాలో బిజెపి అభ్యర్థి బంటు రమేష్ ఏర్పాటుచేసిన ప్రజా దీవెన సభకు హాజరయ్యారు .ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దేశంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకే సబ్కా సాత్ సబ్కా వికాస్ ను చేపట్టారని అన్నారు. రైల్వే రంగంలో ఆధునిక వసతులతో స్వచ్ఛ రైల్వే స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధిలో దేశం 5 స్థానంలో ఉందని రాబోయే త్రైమాసికంలో మూడో స్థానంలో నిలిపేందుకు మోడీ అహర్నిశకుశ చేస్తున్నారని అందుకోసం ప్రతిరోజు 18 గంటలు పనిచేస్తున్నాడని అన్నాడు. చత్రపతి శివాజీ పరిపాలనలో 9 సేనాలు ఉండేవని దీనిని అనుసరించే దేశంలో తొమ్మిది సేనాలను చేపట్టి దేశాన్ని రక్షిస్తున్నాడని అన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలపై ఇంటింటి ప్రచారం



**మిడ్జిల్ మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే పాటు పడుతుందని అవకాశవాదులు వస్తుంటారు పోతుంటారని వారిని కాకుండా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ అమలకు సాధ్యమయ్యే పథకాలనే ప్రవేశపెడుతుందని ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇవ్వదన్నారు చేతి గుర్తుకు ఓటు వేసి జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ నాయకులు ఎడ్ల శంకర్. జహంగీర్. అశోక్.రాములు. ఉస్మాన్. సత్యనారాయణ. పర్వతాలు. శివ. చంద్రమౌళి మల్లేష్. లాలు. తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



**అడ్డా కుల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జెడ్పి టిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి, పెద్ద మునగాలచేడు సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కందూరు, రామచంద్రపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 30వ తేదీన జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి ఆలన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందూరు సర్పంచ్ శ్రీకాంత్, ఉద్యమ నాయకులు నరెెందరా చారి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బొక్కల పల్లి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీ సరిత, మహిళలు, నాయకులు, పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కౌకుంట్ల మండల నాయకులు కోరారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రంలో బ్యాలెట్ నమూనా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ మైనార్టీ చైర్మన్‌ను సన్మానించిన అబ్దుల్ సమీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఏఐసీసీ మైనార్టీ చైర్మన్, ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ జి గురువారం జడ్చర్ల మైనార్టీ మీటింగ్ కు రావడంతో నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సమీ మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీలు అత్యధిక శాతం ఉన్నారని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయాలని కోరినట్లు సమ్మె తెలిపారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన బోయ దస్తగిరి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, మోహన్, రాఖేష్, బోయ తిరుపతి, రఘు, కుమ్మరి శ్రీనివాస్, రాములు, బోయ మనెమ్మ, కులపెద్దలు పాల్గొన్నారు.

## విధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలు

**లింగాల,మేజర్ న్యూస్:** విధికుక్క దాడిలో చిన్నారికి గాయలైన ఘటన లింగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. చించుస్కీమ్ కాలనికి చెందిన బాలిక లాస్య (9) గురువారం ఉదయం పాఠశాల కు వెళ్లేందుకు ఇంటి నుండి బయటకు వచ్చిన బాలికపై విధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. బాలిక అరుపులు విన్న స్థానికులు కుక్కను తరిమారు. గాయపడిన చిన్నారిని తల్లితండ్రులు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి వైద్యం చేయించారు. బాధితుడి తండ్రి సైదులు మాట్లాడుతూ వీధిలో ఊర కుక్కలు బెడద తీవ్రంగా ఉందని, అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరారు.

### పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని..

# చేతకాని బిఆర్ఎస్ ప్రభుత్వం అవసరమా

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని కనీసం కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వడం టిఆర్ఎస్ పార్టీకి చేతకాలేదని అలాంటి చేతకాని ప్రభుత్వాన్ని ఆదరించడం అవసరమా అని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఘాటుగా విమర్శించారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని సల్కరిపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు బ్రహ్మరథం పట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని బి.ఆర్.ఎస్ ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని అన్నారు ఈరోజు ప్రజలను ఏమి ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని వీళ్ళకోట్ల రూపాయల వంద్రు మట్టిని తరలించుకుపోయి నియోజకవర్గ ప్రజలకు ఏమి మేలు చేశారని మర్రి జనార్ధన్ రెడ్డిని ప్రజలు అడగాలని కోరారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మహిళలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు ప్రతి ఆడపడుచుకు 2500 రూపాయలు 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ వృద్ధులకు 4000 రూపాయల ఆసరా పెన్షన్ ఐదు లక్షల రూపాయలతో డబల్ బెడ్రూంలు ఏకకాలంలో రెండు రక్షల రూపాయల రుణమాఫీ అందజేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జడ్పిటిసి హరిచరణ్ రెడ్డి సల్కరిపేట ఎంపీటీసీ ఆంజనేయులు మన్నెంకొండ తదితరులు ఉన్నారు.

## అయిజ బాలికల పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు



**ఐజ మేజర్‌న్యూస్:** ఐజ పట్టణంలో బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల నందు బాలల హక్కుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జిల్లా బాలల రక్షణ అధికారి నరసింహులు హాజరై బాల్యం పిల్లల హక్కు అని వారందరు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని అన్నారు, అదేవిదంగా చిన్నప్పటి నుండి లక్ష్యం పెట్టుకొని చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి తల్లితండ్రులుకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పిల్లలందరూ ఎలాంటి సమస్యలకు లోను కాకుండా ఉండాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనసిక లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైతన్యం అవ్వాలని ఇట్టి సమాచారాన్ని 1098 లేదా 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. వివిధ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచినా చిన్నారులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రకాష్ మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మల్లేష్, ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్ , ప్రకాష్ , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక ఉంటుందని వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అన్నారు. గురువారం కే.డి ఆర్. పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి సందర్శించారు. ఆరు తరగతి గదుల్లో వేరు వేరుగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు జరుగుచున్న శిక్షణ కార్యక్రమం తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధనమైతే అది విజయవంతం కావడంలో పి. ఓ., ఎ.పి. ఒ లది కీలక పాత్ర ఉంటుందన్నారు. వారు ఎంత బాగా శిక్షణ పొందితే ఎన్నికలు అంత సజావుగా జరిగినట్లే అని చెప్పారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి. ప్యాట్ లను అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, క్లియర్ చేసి స్లిప్ లు తొలగించడం వంటివి ప్రధానంగా ఉంటాయని, వాటికి తోడు అన్ని రకాలైన ప్రోఫార్మాలను పూరించటం ఉంటుందన్నారు. అందుకే అణువంత అనుమానం ఉన్నా శిక్షణలోనే ఒకటికి పది సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ వివరిస్తూ ప్రజలు చాలా నమ్మకంతో ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రతిదీ ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని సూచించారు. అనంతరం పక్కనే పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేశన్ సెంటరు ను పరిశీలించారు. మహబూబ్ నగర్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించగా ఈ రోజు 5 ఓట్లు పోల్ అయ్యాయని సహాయ రిటర్నింగ్ అధికారి కిషన్ తెలిపారు.

## భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌లోఉత్సాహం

### - తెలంగాణాలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే - ఏఐసీసీ నేత, రాజ్యసభ సభ్యులు జైరాం రమేశ్



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఏఐసీసీ అగ్రనేత, రాజ్యసభ సభ్యులు జైట్కరాం రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల "సమావేశంలో మాట్లాడారు. భారత్ జొడో యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక శక్తి ఇచ్చిందన్నారు. భారత్ జోడోయాత్ర తర్వాత కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని, ఈ పార్టీలతో ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడినట్లు తెలిపారు. తెలంగాణ బిల్లు లోకసభలో ప్రవేశపట్టినప్పుడూ ఎక్కడికి వెళ్లినట్లు ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత చూస్తే తెలంగాణాలో కేసీఆర్ కుటుంబానికి లాభం కలిగిందని, ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపయోగం జరగలేదన్నారు. ఒక కుటుంబం చేతుల్లోనే ప్రధాన మంత్రితత్వశాఖలు ఉన్నాయని ఆరోపించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం . ఎక్కువగా ఉందని, దేశంలో 10 శాతం ఉంటే తెలంగాణలో 15 శాతం ఉందన్నారు. యువకుల ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్లలో గ్రూప్-1 ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం ఎంతవరక సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణాలో ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. సామాజిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, గ్యారంటీ పథకాలను అమలుచేస్తామని తెలిపారు. మహిళలకు నెలకు రూ. 2500లు, రూ. 500 సిలిండర్, రైతులకు ఎకరానికి ఏడాదికి రూ. 15వేలు, కౌలు రైతులకు రూ. 12వేలు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఉపాదీ హామీ పథకం వల్ల వలసలు ఆగినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మోహన్ కుమార్ మంగళం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ , మధుసూదన్ రెడ్డి, సిరాజ్ భఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం గిరిజన తండాలను అభివృద్ధి చేసింది

### - భీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ఉన్న గిరిజన తండాలను అభివృద్ధి చేసిందని భీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలో ఉన్న గంగ్యా నాయక్ తాండ గ్రామపంచాయతీ లోని కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం కృషి చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని సూచించారు. ఈ కార్యక్రమంలో, గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, మున్యా నాయక్, మల్లాయ్య నాయక్, యూత్ అధ్యక్షులు ఎం రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడికి పట్టం కట్టండి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఉద్యమ నాయకుడికి పట్టం కట్టండి అని నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆరెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి మూడోసారి ఎంఎల్ఏ లక్ష్మారెడ్డిని గెలుపించాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎంఎల్ఏ లక్ష్మారెడ్డిని గెలుపించాలని తెలిపారు.

## బీఎస్పీ పార్టీని గెలిపించి

### - ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస :** బీఎస్పీ పార్టీని గెలిపించి బహుజనుల సత్తా చాటాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ అన్నారు తెలంగాణ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో బిఎస్పి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్‌కట్ చేసి ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్కర్నూల్ బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ పాల్గొని ఈ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని ప్రతి బహుజనుడు పై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బీఎస్పీ మహిళా కన్వీనర్ సృజన, అసెంబ్లీ ఇన్చార్జి మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, మండల అధ్యక్షులు ఆర్కే శివశంకర్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు భీమ్వాగ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి : డిఐజి ధ్రువ్



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ అబ్జర్వర్ డి.ఐ.జి ధ్రువ్ ఐపీఎస్ మక్తల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలు అయిన పంచదేవ్ పాడు, అనుగోండ, చిట్యాల, కర్నీ మొదలగు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామ ప్రజలతో, అధికారులతో ఎన్నికల సంబంధించిన విషయాల గురించి మాట్లాడటం జరిగింది.

## దేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన, పథకాలు..

### - ఖిలఘనపుం మండల ఎన్నికల ప్రచారంలో మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** దేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన, పథకాలు అమలు చేశామని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. గురువారం ఖిలఘనపుం మండలంలో ని గ్రామాల,తండాల్లో మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తెలంగాణ సాధించిన విజయాలను ప్రజల ముందు పెట్టామన్నారు. దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల వారు తెలంగాణ అభివృద్ధి చూసి ఆశ్చర్యపోతున్నారుమని ఆయన చెప్పారు. పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అడుగుతున్నారన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి పథకాలపై అధ్యయనం చేస్తున్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయాన్ని అందరి ఆశీస్సులతో దేశంలో ముందు వరసలో నిలబెట్టామన్నారు. సాగునీళ్లు రావడం మూలంగా పంట పొలాలలో జోరుగా వ్యవసాయం పెరిగిందని, అందుకే భూముల ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. 40 ఏండ్ల నుంచి చిన్నారెడ్డి కాంగ్రెస్‌ను పట్టుకుని ఉన్నాడని, కాంగ్రెస్ అంటే చిన్నారెడ్డి, చిన్నారెడ్డి అంటే కాంగ్రెస్ అనే విధంగా ఉన్నదన్నారు. డిల్లీకి పోయి సూటుకేసులు ఇస్తే చిన్నారెడ్డిని కాదని వేరే వాళ్లకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారన ఆయన చెప్పారు. ఇలాంటి వాళ్లు భవిష్యత్తులో 5 ఏండ్లు ఎం చేస్తారో ప్రజలు అర్థం చూసుకోవాలన్నారు. వనపర్తిని జిల్లా చేసి ఉన్నత విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకుని వచ్చానన్నారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంతో పాటు వెనక్కి తండా, ముందరి తండా, కర్నె తండా, ఆముదం బండ తండా, షాపూర్, మానాజిపేట, మల్కాపూర్, దొంతికుంట తండా, రుక్కనపల్లి తండా, కోతులకుంట తండా, జగ్గయిపల్లి, సూరాయి పల్లి, ఉప్పరిపల్లి, సోలిపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు.అయితే, ఎన్నికల ప్రచారం లో మంత్రి కి భారీ గజ మాల క్రేన్ సహాయంతో వేశారు.బతుకమ్మ ల బోనాలతో మహిళలు స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారం లో మంత్రి వెంట ఎంపిపి కృష్ణ నాయక్, నాయకులు నాగం తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల తండాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధం

- రాష్ట్రంలో నియంత, రాక్షస పాలనను అంతమొందించాలి
- సోనియా గుండెకోసి రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మంద జగన్నాథం



**అలంపూర్ / మానవపాడు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఎంతో కీలకమైనవి అని ఎన్నికల కాదని నియంత, రాక్షస పాలనను తరిమెందుకు ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపీ మంద జగన్నాథం అన్నారు.గురువారం అలంపూర్ మున్సిపల్ కేంద్రంలోని హరిత టూరిజం హొటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కర్నాటక రాష్ట్రం రాయచూరు జిల్లా చల్లకేరె నియోజకవర్గం ఎమ్మెల్యే టి.రఘుమూర్తితో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన మంత్రివర్గ సభ్యులు రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని రాజ్యాంగాన్ని ఉల్లంఘించమని ప్రమాణం చేసి అధర్మమైన పద్ధతిలో పోతూ నియంతలా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యన్ని పూర్తిగా తుంగలో తొక్కేసి పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.ఈ పరిపాలనను అంతం మొందిల్చాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం సాధించినప్పుడు తాను కాంగ్రెస్ ఎంపీగా ఉన్నానని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి ఎంపీగా ఉండి తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీలో ఉండి పోరాడినని గుర్తు చేశారు.తెలంగాణ పోరాటానికి ఆనాడు సోనియాగాంధీ ప్రజల సంక్షేమం దృష్ట్యా నిజామాబాద్‌లో జరిగిన సభలో తెలంగాణ ఇవ్వడంలో మాకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆ ఒక్క మాటకు కట్టుబడి తన గుండెనైనా సగ భాగాన్ని కోసి ఇచ్చినట్టుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి బంగారు తెలంగాణను నిర్మాణం చేసుకొండని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ అప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రజలంతా ఆమెకు రిటర్న్ గిఫ్టుగా కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టారు. ఆనాడు చేసిన ఆ తప్పును సరిదిద్దుకునే సమయం వచ్చిందని సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని సంపత్ కుమార్ ని గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నిరంకుశ, నియంత పాలన సాగుతోందని దానిని తరిమి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంసాద్ ఇస్మాయిల్, సీనియర్ నాయకుడు మంద శ్రీనాథ్, నాయకులు మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము, ధర్మరాజు, మైనారిటీ మండల అధ్యక్షులు శాలు, వాల్మీకి నాయకులు మద్దిలేటి, ఆషిఫ్ ఖాన్, ఈశ్వరయ్య, మధుబాబు, ముస్తాఫా, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో ఈవీఎం వీవీప్యాట్ల కమీషనింగ్ ప్రారంభం

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** సోమవారం చిట్యాల ఎఎంసీ వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల సెక్టోరియల్ అధికారులతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ముందు వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా సమక్షంలో ఈవీఎంల కమీషనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈసీఐ నిబంధనాల ప్రకారం ఈవియంల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రకారం క్రమ పద్ధతిలో మ్యాచింగ్ చేసిన బ్యాచింగ్లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన కంట్రోల్, యూనిట్ల, బ్యాలెట్ యూనిట్ల, వివి ప్యాట్ లను వీడియోగ్రఫీ ద్వారా తెరిచి ఈవీఎంలను ఈసీఐఎల్, బెల్ ఇంజనీర్ల తో ఈవీఎంల కమీషనింగ్ చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లో 28 సెక్టోరియల్ బృందాలకు, 28 రూట్‌ల వారీగా ఈనెల 23,24 తేదీలలో కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూమ్లో భద్రపరుస్తారని తెలియజేశారు. అధికారులందరూ ఈవీఎం కమీషనింగ్ పై ఎలాంటి అనుమానం లేకుండా సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ : సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ బాలరాజు కుటుంబానికి గురువారం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో బాలరాజు విధులు నిర్వహిస్తు న్నారు.ఈనెల 22న బైక్ పై వస్తున్న బాలరాజు రోడ్ ప్రమాదం కు గురై మృతి చెందారు. బాలరాజు వనపర్తి మున్సిపల్ పరిధిలోని శ్రీనివాసపురం చెందిన వ్యక్తి. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈసంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి శ్రీ నివాసపురం కు వచ్చి మృతి ని కుటుంబానికి సంతాపం తెలిపారు. అంత్యక్రియలకు పోలీసు శాఖ తరుపున ఎస్పీ 20 వేలు అందజేశారు. మరణించిన కానిస్టేబుల్ సతీమణి మంజుల ను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు.పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు, తేజావత్ డిఎస్పి ఆనంద రెడ్డి , వనపర్తి టౌన్ సిఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాస రెడ్డి , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , అప్పలనాయుడు , టౌన్ ఎస్సై పెద్దమందడి ఎస్ఐ కొత్తకోట ఎస్సై లు ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య , జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో గడప గడపకు 6 గ్యారంటీలపై గురువారం కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి పాలనను ప్రజల్లో ఎండగడుతూ ప్రచారం చేశారు, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీలతో పాటు మెనుఫెస్టో గురించి ప్రజలకు వివరించారు, బిజెపి, బీఆర్ఎస్ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన మాటలు నమ్మొద్దన్నారు, ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి ఈనెల 30న మీ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, అబ్జర్వర్ అమర్ ఖాన్ పూరే, సుదర్శన్ రెడ్డి, చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపల్లి జగన్, గోరటి శ్రీను, వర్కాల భాస్కర్ రెడ్డి, పర్షపాకుల శేఖర్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, రామరాజు, గోపాల్, గణేష్, శంకర్ నాయక్, ప్రవీణ్, షాకీర్, ఆరిఫ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని ఇంటింటికి వెళ్లి గోడపత్రికలు అతికిస్తూ మేనిఫెస్టో ఉన్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్. పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి నాయకులు. వెంకట్ రెడ్డి బుచ్చయ్య దానియల్. గోపాల్. వెంకటేష్ గౌడ్. భాస్కరాచారి. రవీంద్ర. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరెస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** బహుజన సామాజ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నవాబ్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి శివ కుమార్ జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన పదవీ బాధ్యతల్ని ఆరు సంవత్సరాల బాధ్యతలను వదులుకొని బీఎస్పీ పార్టీ లోకి వచ్చి బహుజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ప్రజల వెంట ఉంటూ బహుజన ప్రజలకు అండగా ఉంటానని రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు.అలాంటి మేధావి వెంట కలిసి పనిచేద్దామని బహుజన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ఉపాధ్యక్షుడు గొరెంక గిరి బీవీఎఫ్ మండల కన్వీనర్ అజయ్ నాయక్ శివ నవీన్ స్వేరో విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిజ మండలలో చల్లా రోడ్ షో



**అయిజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో బిఆర్‌యస్ అభ్యర్థి విజేయుడు తరపున ఉమ్మడి మహబూబ్నగర్ యంయల్‌సి చల్లా వెంకట్రామిరెడ్డి అయిజ మండలంలోని తుప్పత్రాల, మేడికొండ, పులికల్, రాజపురం బైనపల్లి భోజనం అనంతరం బింగి దొడ్డి దేవ బండ ఎక్లాస్పురం గ్రామాల మీదుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి గెలిపిస్తే ఆల్లంపూర్ తాలూకా లో అపరిష్కృతంగా ఉన్న రాజోలి బండ డైవర్షన్ స్కీం సమస్యను పరిష్కరిస్తామని, అయిజ మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయిస్తానని, గ్రామాల రహదారులను ఆధునీకరణ చేయిస్తానని హామీలు ఇచ్చారు. అనంతరం కేసీఆర్ ఇచ్చిన హామీలను వివరించిన చల్లా ఈ కార్యక్రమంలో బి అర్ యస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దరాజమూర్ యువకులు కాంగ్రెస్‌లో చేరిక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని పెద్దరాజమూర్ గ్రామానికి చెందిన యువకులు.సలీం, శంకర్ బాబు, మాల నరేష్, చెన్నకేశవులు, భాస్కర్, చాకలి మహేందర్, జోగు ఆంజనేయులు, మొండి కుర్మయ్య, మాల రమేష్, చాకలి నాగరాజు, జోగు భాస్కర్, మాల కృష్ణయ్య.తదితరులు. బరి ఎత్తున గురువారం నాడు దేవరకద్ర నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జైను అయారు.అనంతరం వారు మాట్లాడుతూ.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం వరిస్తుందని ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానాని వారు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గడ్డం బాలపీరు(29) అనే వ్యక్తి ని గురువారం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పానకలు ఎస్సై వేణు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మృతుడు బాలపిరు అన్నారం గ్రామం నుంచి వనపర్తి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వనపర్తి వైపు నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా బాలపీరు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బాలపిరు ద్విచక్ర వాహనం పైనుంచి ఎగిరిపడటంతొ తలకు తీవ్రంగా గాయాలయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వేణు తెలిపారు.

## ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**తెలకపల్లిమేజర్ న్యూస్:** తెలకపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారము ముమ్మరంగా ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల పై గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు, బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజల బతుకులు మారుతాయన్నారు, కాంగ్రెస్ అభ్యర్థి కుచ్చుకుల రాజేష్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలగౌడు గుగ్గిల ప్రకాష్ శేఖర్ మైకేల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన రాంపూర్ సర్పంచ్ బాల కిష్టమ్మ

### - జీలుగుపల్లి తండా నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ బాల కిష్టమ్మ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అచ్చంపేట అసెంబ్లీ



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జిలుగు పల్లి తండాలో జరిగిన కార్యక్రమంలో జిలుగుపల్లి తండాకు చెందిన సుమారు 40 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గువ్వల బాలరాజు పార్టీ కండువాలు వేసి సాధారాంగ పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య, కేటీ తిరుపతయ్య, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,ముండల పార్టీ అధ్యక్షులు సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీప్రచారం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తుడుకుర్తి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా ఊపందుకుంది తూడుకుర్తి గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచు కుళ్ల రాజేశ్వర్ రెడ్డి సతీమణి కూచుకుళ్ల సరితమ్మ గడప గడపకు ప్రచారం నిర్వహస్తు హస్తం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి రాజేష్‌రెడ్డిని గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడిన వేంటనే హామి ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేసి పేదల తోడ్పడుతుంది అని ఆమె అన్నారు ఈనెల30వ తేదిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌కు ఓటు వేయాలనికోరారు టిఆర్‌యస్ హయంలో పేదలకు ఒరిగంది ఏమిలేదని అన్నారు ప్రచారం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బర్రెలక్కకు మద్దతుగా ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాదుల అండ



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్కకు అలియాస్ శిరీష కు మద్దతుగా ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది యూఎస్ఏ కావేటి శ్రీనివాసరావు, భారత ప్రముఖ న్యాయవాది కరణం రాజేష్ కుమార్ అండగా నిలుచ్చారు. కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో బర్రెలక్కకు మద్దతుగా అమెరికా నుంచి వచ్చిన ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాదులు మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్కకు మద్దతుగా వొచమని, పేద అమ్మాయి అయినటువంటి బర్రెలక్కకు అలియాస్ శిరీష కు తోడుగా ఎన్నికల వరకు ఉంటామని, బర్రెలక్క ప్రచారానికి ఎలాంటి హాని కలిగిన, దాడులకు గురి చేసిన తమ వంతు సహాయంగా హైకోర్టులో అయినా పిటీషన్ చేసి న్యాయం జరిగేలా చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బర్రెలక్క మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు బెదిరింపులకు, దాడులకు గురి చేసిన వెనకాడుగు వేయనని ప్రాణం పోయిన ముందడుగు వేస్తానని, అదేవిధంగా నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తన తమ్ముడి పై దాడి చేసిన వారు ఎవరో, చేసిన వారు ఎవరో నాకు తెలుసు అయిన కూడా ఆ పార్టీ పేరు చెప్పానని, ఆ ఇంటి ఆడపడుచు గా అనుకొని పార్టీ పేరు చెప్పి అన్యాయం చేయానని అన్నారు. ఇప్పటికైనా నామీద దాడులకు పాల్పడకుండా ఉండాలని ప్రతిపక్ష నాయకులను కోరారు. నేను డబ్బు కోసం పార్టీలో చేరలేదు అని నలభై లక్షల నిరద్యోగుల కోసం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, ఎవరికి అన్యాయం చేయడానికి రాలేదని విలేకరు ల సమావేశంలో తెలిపారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ విజిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని బర్రెలక్క ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బర్రెలక్క తో పాటు, వారి అభిమానులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కౌకుంట్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరిస్తున్న జిఎంఆర్



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీల గురించి ఇంటింటి ప్రచారం చేస్తున్న దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీ. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలను కోరిన జిఎంఆర్. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే పాటు పడుతుందని అవకాశవాదులు వస్తుంటారు, పోతుంటారని వారిని కాకుండా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరిన జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు పాపి గానీ ఆంజనేయులు, ఉప సర్పంచ్ నీలి నరసింహులు,శ్రీనివాస్ రెడ్డి,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### - ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి



**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని ఎర్రవల్లిమండల పరిధిలోని శేకుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి విజేయుడుకారు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలి అని ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అలంపూర్‌లో విజేయుడు కారు గుర్తుకు ఓటు వేయాలని శేకుపల్లి గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించరు గ్రామస్తులు విజేయుడుకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వంలో అమలవుతున్న అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళు న్నారు. సారు కారు సర్కారు అనే నినాదంతో కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంన్నారు. విరితో పాటు. గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి. జడ్పీటీసీ హనుమంత్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ రంగా రెడ్డి అలంపూర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాందేవ్ రెడ్డి మరియు కార్యాకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవియంల తరలింపునకు ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్

**గద్వాల మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల దృష్యా జిల్లాలోని గద్వాల నియోజక వర్గానికి కేటాయించిన ఈవియంల తరలింపుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు పి.వసంత కుమార్, హైదరాబాదు నుండి వచ్చిన ఈ.వి.ఎం ఇంజనీర్ల తో కలిసి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బియు, సియు, వివి ప్యాట్ల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో గద్వాల్ నియోజక వర్గానికి సంబంధించి 303పోలింగ్ స్టేషన్లకు బ్యాలెట్ యూనిట్లు, 378, కంట్రోల్ యూనిట్లు 378, వివిప్యాట్ 40% రిసర్వ్‌తో 424 కమీషనింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. గద్వాల్ సెక్టోరియాల్ అధికారులు, పి.ఓ ఏపీఓ లు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించే వారికి పలు సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మాక్ పోల్ నిర్వహించి స్లిప్ల పరిశీలించారు, వివి ప్యాట్లను హారిజంటల్ మోడ్లో ఉంచాలని సూచించారు. ఈ నెల 29 తేది న డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ నందు సేక్టర్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్ లకు ఈ.వి.ఎం లను అందచేస్తామని, జాబితా ప్రకారం గా ఈ.వి.ఎం లు సీరియల్ నెంబర్ , విద్యుత్, పార్కింగ్, ర్యాంపులు, పోలింగ్ అధికారులకు కావాల్సిన భోజనాలు ,టీ నీటి, మొబైల్ టాయ్లెట్ల సౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు

### - అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీల అమలు
### - పానగల్ కదిరేపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి





**పానగల్ (మేజర్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఇచ్చిన మాట తప్పదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం పానగల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కదిరేపాడు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జూపల్లి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన జూపల్లికి ప్రజలు యువకులు మహిళలు బ్రహ్మరథం పట్టారు. పానగల్ కదిరేపాడు బస్టాండ్ చౌరస్తాలలో ప్రజలను ఉద్దేశించి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. 2014, 2018 ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారాన్ని దక్కించుకుని లక్ష కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి ఈనెల 30న ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు జుపల్లి పిలుపునిచ్చారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి పేరుతో పార్టీ మారిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం వందల కోట్లు అక్రమంగా ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. పానగల్ మండల కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు, తాను మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కొల్లాపూర్ నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి ప్రతి గల్లీకి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. తాను మంత్రిగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సాగునీటి కాలువల ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తే ప్రస్తుతం ఎమ్మెల్యే అసమర్థత కారణంగా కాలువల ద్వారా సాగునీరు అందక రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయాయని, చిన్నంబావి మండలంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తనకు మరోసారి అవకాశం ఇస్తే కొల్లాపూర్ ప్రాంతాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్, ఏఐసిసి ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ కేతురి వెంకటేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాలు అధికారంలో ఉండి పదిమందికి ఇండ్లు ఇచ్చాడా

### - వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్ జె. బోయోజ్



కొత్తకోట మేజర్ న్యూస్ : దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పదేళ్ల అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గంలో ఏమీ అభివృద్ధి చేసిందని, ప్రజలు ఆలోచించుకోవాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్ జె. బోయోజ్ అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో కొత్తకోట పట్టణంలోని 11వ వార్డులో కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జె ఎం. మిషేక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్ జె. బోయోజ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రతి గ్రామానికి పదిమందికి ఇండ్లు, పదిమందికి రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇప్పించిండాని, పదిమందికి పింఛన్లు ఇప్పించిండాని అన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి ఏ గ్రామాలలోనైనా ఇప్పించిండాని సంక్షేమం పేరుతో పేదలను మోసం చేశారని అధికారంలో ఉన్న పార్టీలో ఉండి ఏమీ అభివృద్ధి చేయని ఆలను మళ్లీ గెలిస్తే మన గ్రామాలు ఏమి అభివృద్ధి చేస్తాడో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. పది సంవత్సరాలలో ఎవరైనా బాగుపడ్డారంటే, విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే మన నియోజకవర్గంలో అది కేవలం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబం మాత్రమేనని అన్నారు. మీ అభివృద్ధి , మీ భవిష్యత్తు , మీ చేతుల్లోనే ఉందని మీరు వేసే ఓటు నిర్ణయిస్తుందని అన్నారు. ప్రజలు వేసే ఓటు విలువైనదిగా ఉండాలని, ఓటు విలువ పడిపోయేదిగా ఉండకుండా ప్రభంజనంలా వీస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డి చేతి గుర్తుకు మీ ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈఎన్నికల ప్రచారంలో జె.శేషన్, జె ఆర్. కుమార్,జె. కొండన్న ,ఎం. అంజన్న యాదవ్, జె. భరత్, అశోక్, నవీన్, సురేష్, సి .నరేష్, ఖాదర్, శ్రీకాంత్, ఎం. ప్రసన్న , వినోద్, సందీప్, సునీల్, సంతోష్, బి. శివుడు,జె.కర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పితే పరలోకానికే పయనం పట్టించుకోని పాఠశాల యాజమాన్యం

### - ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న లయోలా స్కూల్ బస్సు పిల్లలు
### - పట్టించుకోని విద్యాశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి
### - పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చందు డిమాండ్



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ మండల కేంద్రంలో గురువారం సాయంత్రం స్కూల్ బస్సు లో పిల్లలు మెట్లపై కూర్చొని ప్రయాణిస్తున్న పిల్లలను పిడిఎస్‌యు నాయకులు ప్రశ్నించగాబస్ లోపల స్థలం లేదు అన్న అందుకే ఇలా ప్రయాణిస్తున్నాం అని అంటున్నారు ఇట్టి విషయమై పాఠశాల యాజమాన్యం ను వివరణ కోరగా భాధ్యతారహితమైన సమాధానం చెబుతూ సమస్య ను ప్రక్కదోవ పట్టిస్తున్నరు, వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తూ ఇలా బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం, ఇలా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వారిని పట్టించుకోని స్కూల్ యాజాన్యం, ప్రమాదకరంగా కూర్చున్న పట్టించుకోని బస్సు డ్రైవరు, స్కూల్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని అలాగే రన్నింగ్ లో ఎక్కుతున్న పిల్లలు ప్రమాదం జరిగిన పటించుకునే నాథుడు లేడు. ఇట్టి పాఠశాల పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల మేజర్ న్యూస్:** పోలింగ్ నాడు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలం కొత్తపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 208, 209లను కలెక్టర్తనికి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలోని బిఎల్వోలు ఓటర్ స్లిప్పులు ఏ మేరకు పంపిణీ చేశారని వివరాలు అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో 629 మంది ఓటర్లు ఉన్నారని, 585 స్లిప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగతా 39 ఇళ్లకు తాళాలు ఉన్నాయని వారు అందుబాటులో లేనందున 39 మందికి స్లిప్పులు ఇవ్వలేదన్నారు. వారిలో నలుగురు ఓటర్లు మరణించారని కలెక్టర్ కు తెలిపారు. వారి మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి మిగిలిన స్లిప్పులు అందజేయాలని, ఈ నెల 25 వరకు ఓటరు స్లిప్పులు పంపిణి చేయాలనీ బిఎల్ఓలకు ఆదేశించారు. పూర్తి సమాచారం తాసిల్దార్‌కు అందజేయలన్నారు.

## హోం ఓటింగ్‌కు 15 దరకాస్తులు

**- ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగుడు**

**- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన 80 సం.పైబడిన వ్యక్తులు, వైకల్యం గల వ్యక్తులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని జిల్లలో గద్వాల్ పరిదిలో 15 మంది దరకాస్తు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గురువారం గద్వాల పట్టణంలోని గంట వీధిలో కలెక్టర్ పాల్గొని 265 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండే సి.రాజు, 1065 నెంబర్‌తో దివ్యాంగుడు ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఓటరు ఆధార్ కార్డు నమోదు చేసుకుని పోస్టల్ బ్యాలెట్ అందివ్వగా దివ్యాంగుడు బ్యాలెట్ బాక్స్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివ్యాంగుడిని ప్రశ్నిస్తూ ఎన్నికల సంఘం ఈ సారి హెూమ్ ఓటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి మీ ఇంటికే వచ్చి ఓటు వేయించుకున్నందున ఎలా ఉందని అడిగారు. దానికి దివ్యంగుడు స్పందిస్తూ గతంలో ఎన్నికల సమయంలో క్యూ లైన్‌లో నిలబడి గంటల వరకు వేచి ఉండేవారమని ప్రస్తుతం హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేయడమ చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తు మధ్య హెూం ఓటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైక్రో అబ్జర్వర్ కృష్ణా లలిత్, అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, పోలింగ్ అధికారి మహేందర్ గౌడ్, తాసిల్దార్ వహీదా, బిఎల్ఓ అరుణ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ భారీ మెజార్టీలతో గెలుస్తుంది : మెగా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లి, జానంపేట, వెంకటాపురం, షేర్ పల్లి, కంబల్లాపురం, నగరాల,తాండా, తాటిపాముల పలు గ్రామాలలో మేఘారెడ్డి ప్రచార కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. నాగసానిపల్లి,వెంకటాపురం గ్రామాలలో మెగా రెడ్డికి బాణ సంచాలతో ఘన స్వాగతం పలికారు. మెగా రెడ్డి ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ వల్లే తెలంగాణ ఏర్పాటు జరిగిందని, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందని,రైతులకు ఉచిత కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ఆరు హామీల గురించి ప్రజలకు వివరంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎస్సీలకు ఆరు లక్షలు బీసీలకు ఐదు లక్షలతో ఇండ్లు ప్రారంభింప చేస్తామని, మహిళలకు 5 వందలకే సిలిండర్లు, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా ఉంటుందని, రైతులకు సంవత్సరానికి ఎకరం పొలానికి 16 వేల రైతుబంధు, ఒక ఇంటికి 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రసంగంలో మాట్లాడారు. నాసనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి బీరం రాజశేఖర్ రెడ్డి, పరశురాముడు, కురుమన్న, యువకులు మెగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి . పలు గ్రామాలలో కూడా మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి రాజేంద్రప్రసాద్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు రాములు యాదవ్, చిన్న గౌడు, ఈశ్వరయ్య, బీరం రాజశేఖర్ రెడ్డి,కె వెంకటయ్య, శ్రీను గౌడ్ పలువురు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పిజి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఎంఎస్‌సి- మాథ్స్, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, బాటని, ఎంకమ్ మరియు ఎంఏ ఇంగ్లీష్ మరియు తెలుగు లలో సిపి గేట్ కౌన్సిలింగ్ తర్వాత మిగిలిపోయిన సీట్లను ఈనెల 25న స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్లు నింపబడతాయని ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే పద్మావతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రాజివేషన్లో 50% మార్కులు సాధించిన వారు అర్హులు. సంబంధిత ధ్రువపత్రాలు, మూడు సెట్ల జిరాక్స్ కాపీలు మరియు మూడు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు .సి పి గెట్ 2023 నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహింపబడుతుందన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులు కన్వీనర్ కోటా కింద ఫీజు చెల్లించాలి. వారి ఫీజు రీయింబర్స్మెంట్కు అనర్హులు . పూర్తి వివరాలకు ఎంవీఎస్ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# సి.ఎం.ఆర్.బియ్యం ఎఫ్.సి.ఐకి డిసెంబర్ 31 వరకు అందించాలి

**- సకాలంలో బియ్యాన్ని అందించని మిల్లర్లకు వర్షాకాలం వరి ధాన్యాన్ని నిలిపివేయండి**

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్**





**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లాలో 2022-23 రబీ, ఖరీఫ్ సంవత్సరానికి సంబంధించిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని సంబంధిత మిల్లర్లు సత్వరమే డిసెంబర్ 31 నాటికి అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నందు జిల్లాలోని మిల్లర్లు, సంబంధిత శాఖ అధికారులతో గత ఖరీఫ్, రబీ, 2022 -23 సి.ఎం.ఆర్.బియ్యంపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావుతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ మాట్లాడుతూ ఎఫ్.సి.ఐ రాష్ట్రం నుండి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ తీసుకునేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు గత ఖరీఫ్, రబీ 2022-23 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం నాగర్‌కర్నూల్ జిల్లాలో 109 మిల్లులకు 2,99,663 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించగా మిల్లుల నుంచి 2 లక్షల 15వేల 98 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.బియ్యం ఎఫ్.సి.ఐకి అందించాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 23% 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించి నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రంలోని చివరి స్థానంలో ఉందని ఆయన మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్ 31 నాటికి 1,55,953 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. మిల్లులు సి.ఎం.ఆర్.బియ్యం పూర్తి స్థాయిలో అందించలేకపోవడంపై మిల్లర్లపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 31 వరకు సి.ఎం.ఆర్.గడువు పెంచడం వలన బియ్యం అందించని మిల్లర్లు ఆదిశగా సత్వర చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా మిల్లర్లు సి.ఎం.ఆర్.బియ్యానికి సంబంధించి వ్యవపట్టికలు సరిచూసుకోవాలని,అలాగే ఎప్పటికప్పుడు సంబంధిత నివేదికలు కార్యాలయంలో అందించాలని సూచించారు. సి.ఎం.ఆర్.బియ్యం అందించని మిల్లుల వారీగా అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. 60 నుంచి 80 శాతం ఉన్న మిల్లులు నూరు శాతం పూర్తిచేసి ఎఫ్.సి.ఐకి సత్వరమే సి.ఎం.ఆర్.బియ్యం పెట్టాలని అలాగే సి.ఎం.ఆర్.పూర్తి చేసిన మిల్లర్లతో షేరింగ్ చేసుకొని నిర్దేశించిన గడువు లోపు అందించాలని,బకాయి మిల్లర్లకు సూచించారు. అదేవిధంగా 2021 రబీకి సంబంధించి 6 వేల 900 మెట్రిక్ టన్నుల సి.ఎం.ఆర్.బియ్యం కూడా ఇప్పటివరకు ఎఫ్.సి.ఐకి పెట్టని మిల్లులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్సిఐ తెలంగాణ రాష్ట్రం నుండి 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ తీసుకునేందుకు అనుమతిచ్చిందని తెలిపారు. మిల్లర్లు అందరూ సకాలంలో సీ.ఎం.ఆర్ బియ్యాన్ని త్వరితగతన అందించేందుకు రోజుకు 2000 టన్నుల బియ్యాన్ని ఎఫ్సీఐకి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర సివిల్ సప్లై కి రోజుకు 500 టన్నుల బియ్యాన్ని అందించాలని సూచించారు. ఇప్పటివరకు బియ్యాన్ని సకాలంలో అందించని మిల్లులకు ఈసారి వర్షాకాలం వరి ధాన్యాన్ని మిల్లర్లకు అందించకూడదని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సీఎంఆర్‌కు బియ్యాన్ని అందించేందుకు మిల్లర్ల పై ఒత్తిడి పెంచాలని ఆదేశించారు. మిల్లర్ల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మిల్లర్ అసోసియేషన్ నుండి ఆయనను శాలువా పూల బొకేతో ఆయనకు సత్కరించారు. అనంతరం ఆయన నాగర్ కర్నూల్ నెల్లికొండ సత్యసాయి బారాబైల్డ్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ఉన్న వరి ధాన్యం, బియ్యం విలువలను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో డి.ఎస్.ఓ స్వామి,డి.ఎం సివిల్ సప్లై బాలరాజ్, ఏమంఓ రాజేందర్, డి.టి.లు, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి రవి, నవీన్, హాకీం రాజేష్ ,ప్రతాపరెడ్డి మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకు పోతుంది

**- బిఆర్ఎస్ మునిగిపోయే నావ - కాంగ్రెస్ లోకి దూకి ప్రాణాలు రక్షించుకొనే పనిలో బిఆర్ఎస్ నాయకులు**

**- 26న ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభను గద్వాలలో విజయవంతం చేయాలి**

**- ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపీ మల్లు రవి**



**గద్వాల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ కొట్టుకు పోతుందని.. బిఆర్ఎస్ మునిగిపోయే నావ కాబట్టే.. కాంగ్రెస్ లోకి దూకి ప్రాణాలు రక్షించుకొనే పనిలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీకి 90 నుంచి 100సీట్లు రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షసపాలన పోయి మంచిపాలన వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నాడని స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పుకొని రేవంత్ రెడ్డి వస్తే ఇబ్బందిగా మారుతుందని ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డిపై మాట్లాడటం కాంగ్రెస్ గెలుపునకు నాంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పోలీసు యంత్రాంగం ప్రైవేటు సైన్యంగా పనిచేస్తుందని ఆయన పోలీసు శాఖను విమర్శించారు. ఆనాటి రజాకార్ల వ్యవస్థను గుర్తుచేసే విధంగా బిఆర్ఎస్ పాలన ఉందన్నారు. బ్రిటిష్ పరిపాలన పోవడానికి మనవాళ్ళు ఎన్ని పోరాటాలు చేశారో అదే ధోరణిలో నేడు తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీని తప్పించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, దీనికి అన్ని వర్గాలు ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఉన్నారని తెలిపారు. డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నరకాసుర వదా అవుతుందని, ఆరోజే గద్వాల కాంగ్రెస్ అభ్యర్థి సరిత సమక్షంలో భారీగా దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఎమ్మెసి మైక్రో బయోలజీ చదువుకున్న వ్యక్తి కావడం వల్ల చిన్న వస్తువులను కూడా పరిశోధన చేసే పరిజ్ఞానం కల్గిన చదువు చదివిన వ్యక్తి మీ నియోజకవర్గం అభ్యర్థి కావడంతో మీ నియోజకవర్గంలో చిన్న సమస్యలను కూడా పరిష్కారం చేయడంలో సామర్థ్యం కల్గిన నాయకురాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇరిగేషన్ అభివృద్ధి జరిగిందని నాగార్జున్ సాగర్, శ్రీశైలం, జూరాల, నెట్టంపాడు, ర్యాలంపాడు, ద్యాగదొడ్డి, నాగర్ దొడ్డి, తాటికుంట, తూముకుంట రిజర్వాయర్ ప్రాజెక్టులన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టిందన్నారు. 26న గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి - కసిరెడ్డి మాధవి**



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సబండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, మేనిఫెస్టో పై ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు, తెలంగాణ సమాజమంతా సమిష్టిగా చేసిన పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని వచ్చిన తెలంగాణలో కుటుంబ పాలనలో నలిగిపోతుందని నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు, పదేళ్ల పాలనలో పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పించన్లు, నిరుద్యోగ భృతి ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో బిఆర్ఎస్ పై ప్రజల నుండి తిరుగుబాటు మొదలైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు 5వందల కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు ఇతర బృహత్తర సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రజలకు సూచించారు, ఈనెల 30న తమ అమూల్యమైన ఓట్లను చేతి గుర్తుకు వేసి కసిరెడ్డి నారాయణరెడ్డి మీ వారి మెజార్టీతో గెలిపించాలని కసిరెడ్డి మాధవి ప్రజలను కోరారు.